RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
మే : 01 గురువారం సంపుటి : 29 సంచిక : 100


2 లో

## పశు వైద్యశాలను ప్రారంభించిన ఎమ్మెల్యే ముత్తుముల

## పొగాకు వేలం కేంద్రాన్ని సందర్శించిన

### వైకాపా నాయకులు వైవీ, బూచేపల్లి, ఆదిమూలపు, అన్నా, దద్దాల



అగ్ని న్యూస్, ఒంగోలు (ఏప్రిల్ 30): మండలం లోని వెల్లంపల్లి గ్రామంలో పొగాకు వేలం కేంద్రాన్ని సందర్శించి,పొగాకు ధరలపై రైతులను రాజ్యసభ సభ్యులు వై.వి సుబ్బారెడ్డి,ప్రకాశం జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ,దర్శి శాసనసభ్యులు, జిల్లా వైసీపీ అధ్యక్షుడు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి,మాజి మంత్రి అదిమూలపు సురేశ్, గిద్దలూరు మాజి శాసనసభ్యులు,మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ సమన్వయకర్త అన్నా రాంబాబు, కనిగిరి నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త దద్దాల నారాయణ యాదవ్, పార్టీ సీనియర్ నాయకులు బత్తుల బ్రహ్మానందరెడ్డి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యూత్ జిల్లా అధ్యక్షుడు గొంగటి శ్రీకాంత్ రెడ్డి తదితర నాయకులు పాల్గొని వివరాలు అడిగి తెలుసుకున్నారు.

## అనధికార లే - అవుట్లపై కొరడ ఝులిపించండి




### - కౌన్సిల్ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల కృష్ణ

అగ్ని న్యూస్,మార్కాపురం (ఏప్రిల్ 30): పట్టణంలో అనధికార లేఔట్ లు అధికమయ్యాయని, వారిపై కొరడా ఝులిపించాలని మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళి కృష్ణ సూచించారు. వ్యాపారులు,మున్సిపాలిటీ వారి ప్రకటనలను ఏమాత్రం పరిగణలోనికి తీసుకోకుండా విక్రయాలు, రిజిస్ట్రేషన్లు చేస్తున్నారని, అనధికార లేఔట్లలో ప్లాట్లు కొన్న వారికి రోడ్లు, విద్యుత్తు, తాగునీరు, సైడ్ 2 లో

## నేడు ఎమ్మెల్యే తాటిపర్తి పుట్టినరోజు వేడుకలు...!



### - నియోజకవర్గంలో పండగ వాతావరణం..!
### - పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు...!

అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (ఏప్రిల్ 30): యర్రగొండపాలెం శాసనసభ్యులు, వైయస్సార్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి తాటిపర్తి చంద్రశేఖర్ పుట్టినరోజు సందర్భంగా నేడు గురువారం నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో అత్యంత ఘనంగా, పండగ వాతావరణం లో నిర్వహిస్తున్నట్లు వైసిపి నాయకులు,కార్యకర్తలు తెలిపారు. ఉదయం 9 గంటలకు యర్రగొండపాలెం లోని వినుకొండ రోడ్డులో గల వైష్ణవి గార్డెన్స్ లో పుట్టినరోజు వేడుకల ఏర్పాట్లు చేశారు. కావున యర్రగొండపాలెం లోని ఐదు మండలాల కన్వీనర్లు, ఎంపీపీలు, జడ్పిటిసిలు,సర్పంచ్ లు,ఎంపిటిసిలు,వార్డు మెంబర్లు,సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, బూత్ కన్వీనర్లు, వైసీపీ లోని వివిధ విభాగాల అధ్యక్షులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని కోరారు. వైష్ణవి గార్డెన్స్ లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బ్లడ్ డొనేషన్ క్యాంప్ ఏర్పాటు చేశామని, "రక్త దానం చేయండి ప్రాణ దాతలు అవ్వండి".. అని జగనన్న సైనికులు, ఎమ్మెల్యే తాటిపర్తి అభిమానులు తెలిపారు.

## సైబర్ నేరాలు, మోసాలపై

### చెన్నరాయుని పల్లి ప్రజలకు అవగాహన



అగ్ని న్యూస్,మార్కాపురం (ఏప్రిల్ 30): జిల్లా ఎస్పీ ఏ.ఆర్. దామోదర్ ఆదేశాల మేరకు మార్కాపురం సబ్ డివిజన్ డిఎస్పి డాక్టర్. యు. నాగరాజు ఆధ్వర్యంలో మార్కాపురం పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి. సుబ్బారావు సమన్వయంతో ముందస్తు చర్యల్లో భాగంగా మార్కాపురం పట్టణంలోని చెన్న రాయుడు పల్లి ప్రజలకుప్రస్తుత సమాజంలో జరుగుతున్న సైబర్ క్రైమ్ మోసాలు, నూతన ట్రాఫిక్ రూల్స్, మత్తు పదార్థాల వాడకం, అక్రమంగా బెల్ట్ షాపుల నిర్వాహన, సామాజిక రుగ్మతలు, తక్కువ వడ్డీకి రుణాలు ఇస్తామని నమ్మించి మోసం చేస్తున్న పరిస్థితులను వివరిస్తూ ఎస్సై రాజమోహన్ బుధవారం అవగాహన కల్పించారు. అందరూ కలిసిమెలిసి ఐక్యంగా ఉండాలని ఎటువంటి వివాదాస్పద గొడవలలో పాల్గొనకుండా ఓర్పు సహనంతో ఉండాలని సూచిస్తూ,ఎండాకాలం లో రాత్రి సమయాల్లో ఆరుబయట నిద్రిస్తున్నప్పుడు మీ విలువైన వస్తువులకు తగు జాగ్రత్తలు తీసుకోవాలి అని ప్రజలకు అవగాహన కల్పించారు.

## పశు వైద్యశాలను ప్రారంభించిన ఎమ్మెల్యే ముత్తుముల

మొదటి పేజీ తరువాయి

అగ్ని న్యూస్, కంభం (ఏప్రిల్ 30): బెస్తవారిపేట పట్టణం లోని గాంధీ బజారులో ఆధునికరించిన పశు వైద్యశాలను గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి, ముఖ్య అతిధిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు..ఈసందర్భంగా వైద్యశాలను పరిశీలించి మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పశువైద్య అధికారులు, మండల అధికారులు, నాయకులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## అనధికార లే - అవుట్లపై కొరడ ఝులిపించండి

మొదటి పేజీ తరువాయి

కాలువలు లాంటి సౌకర్యాలు మున్సిపాలిటీ వారు సమకూర్చలేరని ప్రజలు గమనించాలని చైర్మన్ చిర్లంచర్ల అన్నారు. పంట కాలువలు సైతం ఆక్రమించుకొని పంట పొలాలలో కూడా ప్లాట్లను వేస్తున్నారని అన్నారు. ఇలాంటి వారిపై మున్సిపాలిటీ పరిధిలో చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. సమావేశంలో కమీషనర్ నారాయణ రావు తో పాటు ఇతర అధికారులు,వైస్ చైర్మన్ లు,కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## తహశీల్దార్ కార్యాలయంలో... సమాచార హక్కు చట్టం బోర్డ్ ఎక్కడ?




అగ్నిన్యూస్,త్రిపురాంతకం(ఏప్రిల్30): ప్రభుత్వ యంత్రాంగము వద్దనున్న సమాచారం సేకరించుకొనే హక్కును సమాచార హక్కు చట్టము 2005 కల్పించింది. అంటే, సదరు సమాచారమును కలిగిన పనులు, పత్రాలు, రికార్డులు తనిఖీ చేసేందుకు, వాటి యొక్క నోట్సు తీసుకొనేందుకు, ధ్రువీకృత ప్రతులు పొందేందుకు, ఏదైనా పదార్థము యొక్క ధ్రువీకృత నమూనాలు పొందేందుకు, కంప్యూటర్ లేదా ఏదైనా పరికరములో నిక్షిప్తము చేయబడిన సమాచారమును డిస్కెట్లు, ఫ్లాపీలు, టేపులు, వీడియో కేసెట్లు లేదా ఏ ఇతర ఎలక్ట్రానిక్ రూపములో గాని లేదా వాటి ప్రింట్లు గాని పొందేందుకు లేదా సమాచారమును సేకరించుకొనే హక్కును సమాచార హక్కు చట్టము అందుబాటులోకి తెచ్చింది.కాని త్రిపురాంతకం మండలం తహశీల్దార్ కార్యాలయం సమాచార హక్కు చట్టం బోర్డ్ పెట్టక పోవటం ఒక ఎత్తు అయితే ఒక వ్యక్తి సమాచారం అడగాలంటే ఆ వ్యక్తికి సంభందించిన సమాచారం మాత్రేమే ఇవ్వబడుతుందని పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆపీసర్ పుల్లారెడ్డి హుకుం జారీ చేస్తున్నారు.ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థల నుంచి సమాచారాన్ని అడిగి తీసుకునే అధికారమే సమాచార హక్కు. సామాన్యుడికి ఏ ఆఫీసుకు వెళ్ళినా పనిచేయించుకోవటం,తనకు కావలసిన సమాచారాన్ని రాబట్టటం కష్టతరమైన నేపథ్యంలో భారత ప్రభుత్వం 12 అక్టోబర్ 2005 తేదీన ఈ సమాచార హక్కు చట్టం భారత దేశమంతటా అమలులోకి వచ్చింది.కానీ సమాచారం అడిగే వ్యక్తి కి సంభందించినది మాత్రమె సమాచారం అడగాలని పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆపీసర్ చెప్పటం అసలు కార్యాలయంలో సమాచార హక్కు చట్టం బోర్డ్ ఆఫ్ ప్రజలకు కనిపించే విధంగా లేకపోవటంతో సమాచార హక్కు చట్టం ద్వారా సమాచారాన్ని తీసుకునే వ్యక్తులు ఆందోళన చెందుతున్నారు.

## వైవీ కి ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజి ఎమ్మెల్యే అన్నా



అగ్ని న్యూస్,ఒంగోలు(ఏప్రిల్ 30): వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వైవీ సుబ్బారెడ్డి స్వగృహం నందు, మార్కాపురం నియోజకవర్గ సమన్వయకర్త అన్నా రాంబాబు, వైవీ సుబ్బారెడ్డి కి ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వైవీ పుట్టినరోజు గురువారం కాగా, అన్నా రాంబాబు తదితరులు బుధవారం ఆయనను కలిసి ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రమణారెడ్డి,చెంచి రెడ్డి,గొంగటి శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.






## ఏపిటిఏఎస్ఏ జిల్లా జాయింట్ సెక్రటరీకి అభినందనలు తెలిపిన ఎన్ జి ఓ నాయకులు



అగ్నిన్యూస్,మార్కాపురం(ఏప్రిల్30): ఏ పి టి ఏ ఎస్ ఏ జిల్లా జాయింట్ సెక్రటరీ గా ఏకగ్రీవం గా ఎన్నికైన మర్కాపూర్ సీనియర్ అకౌంటెంట్ షేక్. మస్తాన్ వలి ని ఏ టి ఓ కెనడీ ఆధ్వర్యంలో స్థానిక ఎన్ జి ఓ నాయకులు శ్రీనివాసా శాస్త్రి బృందం, రెవిన్యూ, మెడికల్, వెటర్నరీ, పంచాయతీ రాజ్, అసోసియేషన్ బృందం నేడు మస్తాన్ వలిని ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా షేక్.మస్తాన్ వలి మాట్లాడుతూ నన్ను అభినందించిన వారికి నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకొనుటలో ప్రోత్సహించిన ఏ పి టి ఏ ఎస్ ఏ అమరావతి రాష్ట్ర అధ్యక్షులు జి. రవికుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.రాజ్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి షేక్.అబ్దుల్ ఖాదర్ కు, జిల్లా అధ్యక్షురాలు కే.ఎలీషా రాణి, జిల్లా కార్యదర్శి పి వి నారాయణ కు, ఎన్ ఎం ఆర్,పి టి యం రాష్ట్ర అధ్యక్షులు ఎం. వెంకటేశ్వర్లు మొదలగు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## తిరుమల వెంకన్న ను దర్శించుకున్న యంపి మాగుంట కుటుంబం



అగ్నిన్యూస్,ఒంగోలు(ఏప్రిల్30): పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, గీత లతా రెడ్డి ల 50 వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా బుధవారం ఉదయం తిరుమల లోని కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని, మాగుంట శ్రీనివాసులు రెడ్డి, గీత లతారెడ్డి, యువ నాయకులు మాగుంట రాఘవ రెడ్డి వారి సతీమణి మాగుంట చందన, కుటుంబ సభ్యులు కలిసి కుటుంబ సమేతంగా స్వామి వారి ని దర్శించుకున్నారు.

## కిశోరి వికాసం సమ్మర్ కార్యక్రమాన్ని విజయవతం చేయాలి



అగ్నిన్యూస్,మార్కాపురం(ఎప్రిల్30): అందరు కలసి కిశోరి వికాసం సమ్మర్ కార్యక్రమాన్ని విజయవతం చేయాలని ఎంపిడిఓ, సీడీపీఓ లు కోరారు. ఐ.సి.డి.యస్. ప్రాజెక్ట్. మార్కాపురం మండలం పరిదిలో డ్వాక్రా బజార్ నందు బుధవారం కిశోరి వికాసం సమ్మర్ ప్రోగ్రామ్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో యం ఎస్ కే లను ఆశా వర్కర్స్, వి ఓ ఏ ల ను ఉద్దేశించి యం పి డి ఓ శ్రీనివాసులు మాట్లాడుతూ లింగ వివక్షత, సంపూర్ణ ఆరోగ్యం, నాణ్యమైన విధ్య, వ్యక్తిగత ఋతు స్రావం పరిశుభ్రత, లైంగిక వేధింపులు గురించి వివరించినారు. యం ఎస్ కే లు కన్వీనర్సకావున అందరిని ముందుగానే అవగాహన కల్పించవలసిందిగా ఆదేశించి యున్నారు. సి డి పి ఓ బి సుశీల దేవి మాట్లాడుతూ బాల్య వివాహాల గురించి, మానవ అక్రమ రవాణా గురించి, ఆత్మ రక్షణ, నైపుణ్యం ఉపాది గురించి వివరించినారు.ఈ కిశోరి వికాసం మే నెల రెండవ తేది నుండి జూన్ నెల పదవ తేది వరకు ప్రతి మంగళ వారం ప్రతి శుక్ర వారం కిశోరి వికాసం మీటింగ్ జరపాలని తెలియ చేసినారు. కిశోరి వికాసం సమ్మర్ ప్రోగ్రామం మీటింగ్ కి సభ్యులు గా యం ఎస్ కే, ఏ డబ్ల్యూ డబ్ల్యూ, ఆశా, వి ఓ ఏ లు , యం ఎల్ హెచ్ పి లు వుంటారు. ముఖ్యంగా యం ఎస్ కే కన్వీనర్ గా ఉంటారు. ఈ కార్యక్రమంలో యం పి డి ఓ శ్రీనివాసులు, సి డి పి ఓ బి సుశీలదేవి , ఏ పి ఓ నాగరాజు , ఏ పి యం పిచ్చయ్య, ఐ సి డి ఎస్ సూపర్ వైజర్స్ పి అరుణకుమారి, పి లలిత సులోమీ, ఈ వాసవి, యం ఎస్ కే,ఆశా లు ఏ డబ్ల్యు డబ్ల్యు, వివో ఏలు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సయ్యద్ అలీ జహీర్ కు ఘన సన్మానం



అగ్నిన్యూస్,మార్కాపురం(ఏప్రిల్30): ఇటీవల జరిగిన మార్కాపురం పట్టణ బార్ అసోసియేషన్ ఎన్నికలలో ఘన విజయం సాధించి అధ్యక్షునిగా ఎన్నికైన ప్రముఖ సీనియర్ న్యాయవాది సయ్యద్ అలీ జహీర్ ను కంభం మాజీ జడ్పీటీసీ లయన్స్ క్లబ్ సభ్యులైన జాకీర్ హుస్సేన్, మహబూబ్ బేగ్ లు అభినందనలు తెలిపి ఘనంగా సన్మానించడం జరిగింది ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ న్యాయవాద వృత్తిలో ఆయనకు గల అపారమైన అనుభవంతో కక్షి దారులకు, బార్ అసోసియేషన్ కు విలువైన సేవలందించి పదవికి వన్నె తేగలరని ఆశాభావం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు హరికృష్ణ, అచ్చిరెడ్డి, వెలుగొండయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి

కేవలం 499/- మాత్రమే only soft copy

## బత్తిని వారి వివాహ వేడుకల్లో పాల్గొన్న డాక్టర్ మన్నె



అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(ఏప్రిల్30): వేగినాటి కోటయ్య కాలనీ లో బత్తిని వారి వివాహ వేడుకల్లో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ డా మన్నె రవీంద్ర, ఎర్రగొండపాలెం మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ చేకూరి ఆంజనేయులు పాల్గొనివధూవరులను ఆశీర్వదించారు.తెలుగుదేశం పార్టీ వై.పాలెం మండల మాజీ అధ్యక్షులు షేక్ జిలాని వడ్లముడి లింగయ్య,తెలుగుదేశం పార్టీ పెద్దరవీడు మండల మాజీ అధ్యక్షులు వెన్న వెంకట్ రెడ్డి,రైతు నాయకులు పెద్దలు తెలుగుదేశం పార్టీ నాయకులు పోతి రెడ్డి రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోది సభను జయప్రదం చేయండి



– బిజెపి రాష్ట్ర నాయకుడు డాక్టర్ ఏలూరి పిలుపు

అగ్నిన్యూస్,అమరావతి(ఏప్రిల్30):ఏపీ రాజధాని నిర్మాణ పనులకు పునఃశంకుస్థాపన మహోత్సవం సందర్భంగా ఈ నెల 2 వ తేదీ శుక్రవారం అమరావతి లో జరుగు భారత ప్రధాని నరేంద్ర మోదీ బహిరంగ సభను జయప్రదం చేయాలని బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఏలూరి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ మోదీ పర్యటన రాష్ట్రానికి అత్యంత ప్రాధాన్యత గలదని ఆయన పేర్కొన్నారు. అమరావతిని అభివృద్ధి చేయాలన్న సంకల్పానికి ఇది నూతన శక్తిని, ప్రేరణను కలిగిస్తుందని తెలిపారు. ప్రజలు, పార్టీ కార్యకర్తలు,నాయకులు సమష్టిగా పాల్గొని కార్యక్రమాన్ని, సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.అమరావతిని వాస్తవిక రాజధానిగా తీర్చిదిద్దడంలో కేంద్రం మద్దతు చాలా కీలకమని అన్నారు. రాజధాని నిర్మాణ పనులకు రూ 43 వేల కోట్ల నిధులతో ప్రధాని నరేంద్ర మోడీ శంకుస్థాపన చేయడం హర్షణీయమని అన్నారు. భవిష్యత్తులో అమరావతి నగరం దేశంలోనే ఒక ప్రత్యేకమైన ప్రాంతంగా గుర్తింపు పొందుతుందని,తద్వారా కొన్ని వేల మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయని ఆయన అన్నారు. బీజేపీ పార్టీ అమరావతి, ఏపీ రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి ఉంటుందని, రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ముందడుగు వేస్తుందని డా.ఏలూరి రామచంద్రారెడ్డి స్పష్టం చేశారు.

## ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

## పరిసరాల పరిశుభ్రత తోనే వ్యాధుల నియంత్రణ సాధ్యం





– డివిజన్ పరిధిలో విస్తృతంగా పర్యటించిన మలేరియా నియంత్రణ అధికారులు

అగ్నిన్యూస్,మార్కాపురం(ఏప్రిల్30): జిల్లా మలేరియా అధికారి ఎన్ మధుసూదన్ రావు మార్కాపురం డివిజన్ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఏప్రిల్ 28 నుండి 30వ తేదీ వరకు కీటక జనిత వ్యాధి నియంత్రణలో భాగంగా త్రిపురాంతకం, ఎర్రగొండపాలెం, తిప్పాయపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మార్కాపురం గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్, కంభం సిహెచ్సి ఎస్ ఎస్ హెచ్ ల్యాబ్ లను సందర్శించి ఆయా పీహెచ్సీలలోని ల్యాబ్ లను రికార్డులను పరిశీలించి తగిన సూచనలు చేశారు. ఈ సందర్భంగా స్థానిక డిఎంహెచ్వో కడియాల పద్మావతి మాట్లాడుతూ దోమలు కుట్టకుండా అదుపు చేయాలని, నీటి నిల్వలు లేకుండా చూడాలని, దోమలు కుట్టకుండా దోమతెరలు వాడాలని తెలిపారు. రాష్ట్ర సలహాదారు కొండా రెడ్డి మాట్లాడుతూ దోమలు దోమలు నిల్వ నీటిలోనే గుడ్లు పెడతాయని గుడ్లు సుమారు 8 నుంచి 10 రోజుల్లో పెద్ద దోమలుగా అభివృద్ధి చెందుతాయని పెద్ద దోమలను మనం నాశనం చేయలేం కనుక వారానికి ఒకసారి ఫ్రైడే ఫ్రైడే పాటించి నిల్వ ఉన్న నీటిని పారబోసి దోమల పెరుగుదలను నియంత్రించాలని తెలియజేశారు. జిల్లా మలేరియా అధికారి ఎన్ మధుసూదన్ రావు మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని లోతట్టు ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని తాగునీటి నిల్వలపై తప్పనిసరిగా మూతలను ఉంచుకోవాలని ఇంటి పరిసరాలలో పనికిరాని పగిలిన వాడని వస్తువులను, పాత టైర్లు, తాగిన కొబ్బరి బోండాలు, టీ కప్పులు మొదలగు వాటిని లేకుండా చూసుకోవాలని తద్వారా దోమలు గుడ్లు పెట్టే అవకాశం లేకుండా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ ఆర్ నాగేంద్రారెడ్డి, జి వెంకి రెడ్డి జై విజయ భాస్కర్ హెల్త్ సూపర్వైజర్ పాల్గొన్నారు.

## తాండవ వారి వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజి ఎమ్మెల్యే అన్నా



అగ్నిన్యూస్,గిద్దలూరు(ఏప్రిల్30): టౌన్ టీచర్స్ కాలని నందు తాండవ వెంకటేశ్వర్లు,లక్ష్మీదేవి ల కుమారుని వివాహ మహోత్సవానికి గిద్దలూరు మాజి శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ సమన్వయకర్త అన్నా రాంబాబు, హాజరై నూతన వధూవరులు యోగేష్,గాయత్రి లను ఆశీర్వదించారు.

# పెద్దారవీడు మండల కన్వీనర్ పదవి ఎవరికో...?

## - పాలిరెడ్డి కేనా.. సేనారెడ్డి కా... లేక ఆవులయ్య కా..





### తాటిపర్తి పుట్టినరోజు నాడైనా తేల్చేస్తారా..!

అగ్నిన్యూస్,పెద్దారవీడు(ఏప్రిల్30): మండల వైసిపి పార్టీ కన్వీనర్ పదవి కోసం పలువురు పోటీ పడుతున్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వము అధికారంలో ఉన్నప్పటికిని ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో వైసీపీ పార్టీకి ప్రజాధరణ తగ్గలేదనేది జగమెరిగిన సత్యం. ఈ నేపథ్యంలో పలువురు వ్యక్తులు పోటీలో ఉన్నారు. ఈ క్రమంలో ఎవరికివారు ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ చుట్టూ ఎవరి ప్రయత్నాలు వారు మొదలుపెట్టారు. ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ మాత్రం మండలంలోని రాజకీయ సమీకరణాలు, బలాబలాలు, బంధు వర్గాలు ఎలా ఉన్నాయి, ఆర్థిక పరిస్థితి, గతంలో పార్టీ కోసం చేసిన సేవలు తదితర అంశాలు పరిగణలోకి తీసుకొని మండలి కన్వీనర్ పదవి కోసం వారికి ఉన్న అర్హతను బట్టి కన్వీనర్ పదని ఇవ్వాలని ఆలోచనలో ఉన్నారు.కానీ నాయకులు, కార్యకర్తలు మాత్రం పాలి రెడ్డి కృష్ణారెడ్డికే ఓకే అయిపోయిందని, లేదు లేదు యువ నాయకుడు సేనా రెడ్డికే కన్ఫర్మ్ అయిందని, కాదు కాదు ఆవుల యాదవ్ కే లైన్ క్లియర్ అయిందని రోజుకొక వార్తలతో ఎండాకాలం మరింత సెగ రేపుతున్నారు.తాజా వైసిపి రాజకీయాలు పెద్దారవీడు మండల కన్వీనర్ చుట్టే తిరుగుతున్నాయి. ప్రస్తుతం ఆలస్యం జరుగుతున్న పరిణామాలు నేపథ్యంలో ఎవరికి అనుకూలమో.. ఎవరికి ప్రతికూలమో అంతుపట్టని విధంగా మారాయి. ఎమ్మెల్యేల తాటిపర్తి చంద్రశేఖర్ ఇంకా స్పష్టత ఇవ్వకపోవడమే ఇందుకు కారణం. ఇదిలా ఉంటే తాటిపర్తి చంద్రశేఖర్ పుట్టినరోజు సందర్భంగా ఈ రోజు పెద్దారవీడు మండల కన్వీనర్ స్థానం ఎవరికి ఇవ్వాలో తేల్చేస్తారని విశ్లేషకుల అంచనా.ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే 'తాటిపర్తి' అంశం ఎవరికి అనుకూలంగా మారుతుందనేది స్థానికంగా చర్చనీయాంశమైంది. మరోవైపు మండల నాయకుల సమావేశం జరిగి మూడు నెలలు గడుస్తున్నా ఇంకా స్పష్టత రావడంలేదు అని కార్యకర్తలు చర్చించుకుంటున్నారు.. అయితే తాటిపర్తి రాజకీయం అంతు చిక్కనిదని ఇప్పటికే తన మనిషి నీ మండల కన్వీనర్ గా సిఫార్సు చేశారని ఆయన గురించి తెలిసిన నాయకులు చెవులు కొరుక్కుంటున్నారు....

# మండపంపై పిడుగు.. చెలరేగిన మంటలు



అగ్నిన్యూస్,కంభం(ఏప్రిల్30): మండలంలోని రావిపాడులో బుధవారం శ్రీ వేణుగోపాల స్వామి వారి ఆలయంలోని మండపంపై పిడుగు పడింది. అకస్మాత్తుగా మండపంపై మంటలు చెలరేగాయి. ఆ సమయంలో ఆ ప్రాంతంలో ఎవరూ లేకపోవడంతో ప్రాణాపాయం తప్పింది. సమాచారం అందుకున్న అగ్నిమాపక అధికారులు ఘటనా స్థలానికి చేరుకొని సత్వర చర్యలు చేపట్టారు. అలాగే కంభం మండలం హజరత్ గూడెంలో వెంకటేశ్వర్లు అనే రైతుకు చెందిన రెండు గేదెలు పిడుగుపాటుకు మృతి చెందాయి.




# రాచర్ల మండలంలో ఉరుములతో కూడిన వర్షం



అగ్ని న్యూస్, గిద్దలూరు (ఏప్రిల్ 30): రాచర్ల మండలం లోని అక్కపల్లె అనుములవీడు, గౌతవరం, అనుములపల్లె గ్రామాల్లో బుధవారం సాయంత్రం ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. గాలివాన కారణంగా అనుమలవీడు గ్రామంలో పొగాకు షెడ్లు కూలిపోయాయి. అక్కపల్లి గ్రామంలో వేప చెట్టు విరిగి రోడ్డుకు అడ్డంగా పడిపోయాయి.



# ఉగ్రవాద దుశ్చర్యలకు నిరసనగా...

## - బిసి భవన్ ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ

అగ్నిన్యూస్,మార్కాపురం(ఏప్రిల్30):జమ్మూ కశ్మీర్ లోని పహాల్గాం లో పర్యాటకుల పై ఇటీవల ఉగ్రవాదుల జరిపిన దుశ్చర్యలను ఖండిస్తూ బిసి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పి ఎల్ పి యాదవ్ ఆధ్వర్యంలో హిందు,ముస్లిం, క్రిష్టియన్ సోదరులతో బుదవారం పట్టణంలో శాంతి ర్యాలీ జరిగింది.ఈ సందర్భంగా పి ఎల్ పి యాదవ్ మాట్లాడుతూ బిన్నత్వంలో ఏకత్వానికి ప్రతిరూపంగా ఉన్న భారత్ ను విచ్చిన్నం చేసేందుకే పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు అమాయకుల పై కాల్పులు జరిపి హత్య చేయడం అమానుషమని అన్నారు. ఈ దాడికి పాల్పడిన ఉగ్ర మూకలపై కఠిన చర్యలు తీసుకొని శిక్షించాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.గతంలో పాక్ అనేక సందర్భాల్లో భారత్ పై కాలు దువ్వడం, తిరిగి తోక ముడుచుకొని కూర్చోవడం అలవాటేనని విమర్శించారు.ఉగ్రవాదులను పెంచి పోషిస్తున్న దేశాల్లో పాక్ ఒకటని, ఇటువంటి పాకిస్తాన్ ను అంతర్జాతీయ సమాజం బహిష్కరించాలని డిమాండ్ చేశారు. ఉగ్రవాదులను పెంచి పోషిస్తున్న పాకిస్థాన్ ముందుగా ఆ దేశంలో మౌలిక వసతులు లేక ఇబ్బందులు పడుతున్న ప్రజల బాగోగులు చూడాలని పి ఎల్ పి యాదవ్ హితవు పలికారు.బిసి భవన్ నుండి బయలు దేరిన కొవ్వొత్తుల ర్యాలీ పాత బస్టాండ్ లోని గాంధీ పార్క్ వద్దకు చేరుకున్న అనంతరం పహల్గమ్ ఘటనలో మృతి చెందిన 26 మంది అమర వీరులకు నివాళులు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎపియుడబ్లూజే జిల్లా అధ్యక్షులు ఎన్ వి. రమణ,నియోజక వర్గ బీజేపీ ఇన్చార్జి పీవీ కృష్ణారావు, ప్రముఖ సామాజిక ఉద్యమకారులు ఎస్కే నజీర్ అహ్మద్, క్రిస్టియన్ అసోసియేషన్ నాయకులు జోబు దానం, రాజ్ కుమార్, కార్మిక నాయకులు షాబుద్దిన్, బిసి సంక్షేమ సంఘం నాయకులు ఇ.రంగస్వామి గౌడ్, ఆర్ టి సి యూనియన్ నాయకులు చేతుల శ్రీనివాసులు, నాయక్, మెట్ల చెంచయ్య యాదవ్, బుర్రి వెంకటేశ్వర్లు, అల్లం శ్రీనివాస్ ,టి పి వెంకటేశ్వర్లు, రంగనాయకులు,లక్ష్మీ నారాయణ , బత్తుల పెద్ద అల్లూరయ్యతో పాటు పలువురు పాస్టర్లు, మత పెద్దలు పాల్గొన్నారు.









Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)